

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 27 నవంబర్ 2025 | పేజీలు : 10








ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది 2లో

## భారత రాజ్యాంగం



2లో

## స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన




## వేగం కాదు ప్రాణం ముఖ్యం





2లో




## వేగం కాదు ప్రాణం ముఖ్యం

### కొండాపూర్ సి.ఐ సుమన్ కుమార్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** హెల్మెట్ తలకు మాత్రమే కాదు, మొత్తం కుటుంబానికే రక్షణ ఇస్తుందని బుధవారం ఒక ప్రకటనలో సీఐ సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదాలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక చిన్న తప్పిదం కుటుంబాన్ని రోడ్డున పడేసే పరిస్థితి తెస్తుంది హెల్మెట్ తలకు మాత్రమే కాదు, మొత్తం కుటుంబానికే రక్షణ ఇస్తుందని అన్నారు. కావున విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాహనాదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్, సీట్ బ్లెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని అన్నారు. అతివేగం అతివేగం ఆనందాన్నివ్వొచ్చు కానీ, అదే వేగంతో ప్రమాదానికి దారి తీయవచ్చు అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టునడితే సంబంధిత వాహన యజమానులు తల్లిదండ్రుల పై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

# ప్రపంచంలోకెల్లా సర్వోన్నతమైనది భారత రాజ్యాంగం

**సంగారెడ్డి, నవంబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

మన భారత రాజ్యాంగం అన్ని దేశాల రాజ్యాంగాలలో కంటే సర్వోన్నతమైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి అంబేద్కర్ ప్రభుత్వ న్యాయ కళాశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య,జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కలిసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ (%చీఖఅశీఖీశ్రీ జశీఅర్‌ఆ్‌ఆశీఅ శీట ×అఎఖ్రాశ్రీవనస్త్రవ%) ను చదివి, రాజ్యాంగ విలువలను పాటించేందుకు అంకిత భావంతో ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా న్యాయ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు... ప్రపంచంలోకెల్లా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అన్నారు. భారత రాజ్యాంగం ఎప్పుడు నూతన మైనది అన్నారు. కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ వర్ణ మార్పులు చేర్పులను చేసుకొనే వెసులుబాటు రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా భారత రాజ్యాంగం మనకు కల్పించిందన్నారు. మన రాజ్యాంగం పరిధిలోకి ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాన అవకాశాలు, సమాన అధికారాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో న్యాయ విద్యార్థుల పాత్ర ఎనలేనిదన్నారు.

సంగారెడ్డి న్యాయ కళాశాలలో ప్రతిభగల అధ్యాపక బృందం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. న్యాయ కళాశాల విద్యార్థులు తమ శిక్షణ కార్యక్రమంలో న్యాయవిద్యలో మేలుకువలు సాధించి ఉన్నత విద్యా అవకాశాలతో పాటు ఉత్తమమైన న్యాయవాదులుగా, న్యాయాన్ని న్యాయపుణులుగా గుర్తింపు పొందాలని కలెక్టర్ సూచించారు. న్యాయ విద్యా డిగ్రీ తో సరి పెట్టుకోకుండా ఉన్నత చదువులు చదివి జీవితంలో న్యాయ సంగారెడ్డి న్యాయ కళాశాల విద్యార్థులు స్థిరపడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపకుని ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 26:**
రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.



ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు.

జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.

ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్-ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ దినోత్సవం





**సంగారెడ్డి, నవంబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జాతీయ న్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని, ఈ రోజు సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి జి. భవాని చంద్ర గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కార్యక్రమంలో భాగంగా, శ్రీమతి జి. భవాని చంద్ర గారు స్వయంగా 'సంవిధాన ప్రతిజ్ఞ' ను చదివి, అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ విలువలు, న్యాయసేవ, సమాన న్యాయం వంటి అంశాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఆమె ప్రత్యేకంగా వివరించారు.

తదుపరి ఆమె మాట్లాడుతూ, నేషనల్ లా డే మన రాజ్యాంగ నిర్మాతల సేవలను స్మరించుకోవడానికి, ప్రజల్లో న్యాయ అవగాహన పెంపొందించడానికి ఎంతో ప్రాధాన్యమైందని పేర్కొన్నారు. న్యాయ సేవా సంస్థలు, లోక్ అదాలతలు, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ప్రజలకు వేగవంతమైన మరియు అందుబాటు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ న్యాయమూర్తులు: శ్రీమతి కె. జయంతిగారు, శ్రీ డాక్టర్ పి. పి. కృష్ణ అర్జున్ గారు, శ్రీమతి జి. సునీత రవీంద్ర రెడ్డి గారు, శ్రీమతి శ్రీలేఖ గారు

శ్రీ డి. వి. ఆర్. తేజో కార్తిక్ గారు, శ్రీమతి బి. సౌజన్య గారు, శ్రీమతి ఆర్. అనిత గారు, శ్రీమతి దుర్గా రాణి గారు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం.. నిర్వహించిన మండల యువ జన సంఘాలు.



**కల్హే ర్. 26.నవంబర్.** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలంలోని కల్హే ర్.క్రిష్ణాపూర్, మాసాన్పల్లి, మార్డి, బిబిపేట్ గ్రామాల్లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. దళిత, బహుజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


**అల్లాదుర్గం నవంబర్ 26 (ప్రజాజ్యోతి)** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ రేణుక రెడ్డి రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మల్లయ్య సిబ్బందితో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత ,జాతి, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం కల్పించడం భారత రాజ్యాంగ లక్ష్యమన్నారు. ఎన్నో సవరణలు జరుపుకున్నప్పటికీ పీటిక స్వరూపం మారలేదని, అంత ఉన్నతంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, ఏఎస్ఐ గాలయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

### భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుని బాధ్యత. గ్రామ అధ్యక్షులు హెచ్.శేఖర్.

**కొండాపూర్** ప్రజా **జ్యోతి**భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది రాజ్యాంగమేనని, రాజ్యాంగాన్ని పరిరక్షించే ప్రతీ ఒక్కరు పాలకులు, అధికారులు పౌరులు దేశభక్తి కలిగిన వారేనని అన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం భారత రాజ్యాంగమని మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామంలో బుధవారం గ్రామ అధ్యక్షులు హెచ్ శేఖర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి మంచి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు మల్లేశం రామచంద్రయ్య రామచందర్ రెడ్డి దావల్ రెడ్డి బుచ్చయ్య అంబేద్కర్ సంఘం నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కోరిన కోరికలు తీర్చే శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వ్రతం నిర్వహణ. . స్వామి ముద్యాల. వీర్శెటీ.

**కల్హేర్. 26. నవంబర్ ప్రజా జ్యోతి..**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ కు. అయ్యప్ప స్వాములు జిల్లా అయినా కామారెడ్డి పిట్లంలో నిర్వహించిన సుబ్రహ్మణ్యస్వామి సంతాన. సకల దోషాల నివారణ. నూతన దంపతులకు సంతాన యోగం కలిగించే గొప్ప మహిమగల సుబ్రహ్మణ్యస్వామి వ్రతాన్ని స్వామి అయ్యప్ప మందిరంలో నిర్వహించడం జరిగింది. మందిర ప్రాంగణంలో నూతన వధూవరుల కొరకు అన్ని సౌకర్యాలు సమకూర్చడం వారికి సుబ్రహ్మణ్య స్వామి వ్రత నిర్వహణ కొరకు అవసరమైన సామాగ్రిని హెూమం నిర్వహించడానికి అన్ని రకాల సదుపాయాలను స్వామి భక్తులైన అయ్యప్ప స్వాములు ద్వారా సమకూర్చడం జరిగింది. సుబ్రహ్మణ్య స్వామి యొక్క దయ దాక్షాన్యాలు కటాక్షములు ఆశీర్వాదములు నిర్వాహకులకు ప్రజలకు అందరికీ ఉండాలని వ్రతం యొక్క ముఖ్య ఉద్దేశం. పూజా కార్యక్రమం తర్వాత భక్తులకు అన్న ప్రసాదములు వితరణ చేయడం జరిగింది. ఈ సత్కార్యానికి గురు స్వాములు కన్య స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్26** తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పద్మ దుర్గయ్య అనారోగ్యం నారాయణ హాస్పిటల్‌లో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.55,000ల చెక్కును బుధవారం కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు మరియు తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పద్మ కిష్టయ్య గారి చేతుల మీదుగా అందించబడింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ మసానిపల్లి శ్రీనివాస్ గారు, మాజీ వార్డు సభ్యులు చెల్ల నర్సింలు, ముంద్రటి యాదగౌడ్, పద్మ బాలరాజ్, ఉట్ల సురేష్‌తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# వరికొయ్యలను తగలబెట్టొద్దు

## భూసారం,దిగుబడికి భారీ నష్టం

**శివ్వంపేట ప్రజా జ్యోతి జనవరి 26:**
జిల్లా వ్యవసాయ అధికారీ దేవ్ కుమార్ రైతులకు అవగాహన కల్పిస్తూ, హార్వెస్టర్‌తో కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నప్పటికీ వాటిని తగలబెట్టడం పంటలకు, భూసారానికి హానికారకమని సూచించారు. ప్రస్తుతం పశువుల సంఖ్య తగ్గడంతో యంత్రాల వినియోగం పెరిగి, పొలాల్లో ఎక్కువగా వరికొయ్యలు మిగిలి పోతున్నాయి. దున్నే సమయంలో ఇవి నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయనే కారణంతో కొన్ని చోట్ల రైతులు వాటికి నిప్పు పెడుతున్నారు అయితే వరికొయ్యలను కాల్చడం వల్ల రైతులకు లాభం కంటే నష్టం ఎక్కువగా ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



**వరికొయ్యలను కాల్చితే కలిగే నష్టం**

భూమిలోని నత్రజని,ఫాస్ఫరస్ వంటి ముఖ్య పోషకాలు, తగ్గిపోతాయి. పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, రైతుమిత్ర పురుగులు నశిస్తాయి. భూసారం గణనీయంగా తగ్గిపోవడంతో దిగుబడి తగ్గుతుంది. పాములు,ఉడుములు, నెమళ్లు వంటి జీవరాసులు నశించి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు,పచ్చని మొక్కలు కాలిపోవడంతో పర్యావరణానికి హాని. ఆలస్యంగా కోయబడే పంటల ధాన్యం కూడా కాలిపోయే ప్రమాదం.

**వరికొయ్యలను నేలలో కలియ దున్నితే**

**లాభాలు**

సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడి 5–10 పెరుగుతుంది. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు త్వరగా కుళ్లి పోషకాలుగా మారతాయి.

భూమి చౌడు బారడం తగ్గి, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. ఎకరానికి సుమారు ఒక టన్ను సేంద్రియ ఎరువు తయారవుతుంది. మొక్కలకు అదనంగా 2% నత్రజని, 4% ఫాస్ఫరస్ అందుతుంది. రోటోవేటర్‌తో మొదటిసారి దున్నితే కొయ్యకాలు చిన్నచిన్న ముక్కలై వేగంగా కుళ్లిపోతాయి.

**దున్నే సమయం పట్ల సూచనలు**

రైతులు సాధారణంగా మొదటి దుక్కి, రెండో దుక్కి మధ్య 4–5 రోజులు మాత్రమే తీసుకుంటున్నారు. ఈ కాలంలో వరికొయ్యలు పూర్తిగా కుళ్లవు.
పశువులను పొలంలో విడితే పేడ, మూత్రం వల్ల కుళ్ళు వేగం పెరిగి భూసారం మెరుగవుతుంది.

అవకాశముంటే కనీసం 8 రోజులు గ్యాప్ ఇచ్చి రెండోసారి దున్నాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే జీలుగ, పచ్చిరొట్ట వంటి పచ్చికూర పంటలు వేసి పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతత మరింత పెరుగుతుంది. వ్యవసాయ అధికారులు తెలిపారు,వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల గాలి, నేల కలుషితమవుతాయి. మిత్ర పురుగులు చనిపోవడంతో పంట దిగుబడి తగ్గుతుంది. పొలంలో కలియదున్నితే అవే కొయ్యలు సేంద్రియ ఎరువుగా మారి దిగుబడి పెరుగుతుంది” అని వ్యవసాయ అధికారులు యాదగిరి,లావణ్య, విస్తరణ అధికారి రవివర్మ తెలిపారు. గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హత లేని టీచర్లతో పాఠశాలలు నడిపే ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోండి

## వట్పల్లి ఎంఈఓ కు వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు




**అందోలు, నవంబర్26, (ప్రజాజ్యోతి):**అందోలు నియోజకవర్గ పరిధిలోని వట్పల్లి మండలంలో అర్హత లేని టీచర్లతో విద్యా బోధన నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వట్పల్లి ఎంఈఓ కు ఏబీవీపీ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ వట్పల్లి మండల కన్వీనర్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని ప్రైవేటు పాఠశాలల లో విద్యాబోధన నిర్వహిస్తున్న టీచర్ల అర్హతలు ఏమిటో పరిశీలించాలని ఎంఈఓ ను కోరామన్నారు. విద్యా బోధనకు ప్రమాణంగా భావించే డిఈడీ లేదా బిఈడి ఉపాధ్యాయ వృత్తిలో శిక్షణ పొందిన వారినే ఉపాధ్యాయులుగా నియమించుకోవాలి. కానీ అందుకు విరుద్ధంగా ఇంటర్, డిగ్రీ చదివిన వారితో కూడా విద్యాబోధనలు చేయిస్తూ తల్లిదండ్రుల నుండి ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా విలువల్ని మంటగలుగుతున్నాయని ఆరోపించారు. వృత్తి విద్యలో నైపుణ్యం పొందని, కనీస అర్హత లేనీ ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పించడం సిగ్గుచేటని, అధిక ఫీజులు వసూలు చేస్తూ నాణ్యత లేని విద్య అందించడం ప్రైవేటు యాజమాన్యాలకు తగదు అన్నారు. మండల పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధనలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల అర్హతలు పరిశీలించి, నిబంధనలు పాటించని ప్రైవేటు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంగమేశ్వర్, బాల్‌రాజ్, కిషోర్, సత్యనారాయణ, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 26:**మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లచ్చిరెడ్డిగూడెం–శివయ్యగూడెం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ ఆలేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.టిపిసిసి కార్యదర్శి,నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు చెందిన మరికొందరు మాజీ ప్రజా ప్రతినిధులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శివ్వంపేట పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివ్వంపేట మాజీ సర్పంచ్ స్రవంతి నవీన్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పి.సుధీర్ రెడ్డి,పెద్దపట్లూరి మాధవరెడ్డి, వారాల గణేష్,వేణుగోపాల్ రెడ్డి, ఆంజనేయులు, కాముని శ్రీనివాస్, ఓర్రె మల్లేష్,కమలయ్యగారి వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించిన చేప పిల్లలను కనికల చెరువులో వదిలివేత



**కౌడిపల్లి ప్రజా జ్యోతి, నవంబర్ 26** మండలంలోని సదాశివపల్లి గ్రామానికి చెందిన కనికల చెరువులో బుధవారం ప్రభుత్వం తరఫున అందిన చేప పిల్లలను గ్రామమత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో వదిలివేశారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మత్స్య ఉత్పత్తి పెంపు, స్థానిక మత్స్యకారుల ఆదాయ వృద్ధి లక్ష్యంతో చేపపిల్లల పంపించడం జరిగింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో నాణ్యమైన చేప పిల్లలను వదిలివేయడం ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. దీంతో మత్స్య ఉత్పత్తి గణనీయంగా పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, స్థానిక మత్స్యకారులు, యువకులు పాల్గొన్నారు



పదవి విరమణపొందిన అటవీ శాఖ అధికారి శంకర్కు సన్మానిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్

# సమాజ సేవలో విశ్రాంతి ఉద్యోగులు పనిచేయాలి శంకర్ కు ఘనంగా సన్మానం  గుఱ్ఱపు మచ్చేందర్

**నారాయణఖేడ్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి)** సమాజ సేవలో విశ్రాంతి ఉద్యోగులు పనిచేయాలని జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ తెలిపారు. ఈ మధ్యకాలంలో అటవీ శాఖ అధికారి శంకర్ పదవి విరమణ పొందడంతో ప్రజలకు అందించిన సేవలు గుర్తించి స్వయాన శంకర్ ఇంటికి వెళ్లి బుధవారం శంకర్ కు ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్బంగా గుఱ్ఱపు మచ్చేందర్ మాట్లాడుతూ.,... విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవ కోసం పనిచేయాలని, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం,కృష్ణాపూర్ తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాగ్లిమేట్ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల రాములు,విఠల్ సాగర్, కుసంగి లక్ష్మయ్య,దాడే అంజయ్యా, రామగౌడ్, 8త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారం,తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు  యువ ఆదర్శ రైతు. ఆధునిక పద్ధతి సాగులో



## ఎన్నారై జిఎంఆర్ ఫౌండేషన్ గుర్రపు మచ్చందర్.

కల్హేర్. 26. నవంబర్ ప్రజా జ్యోతి.. సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో గల కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన ఎన్నారై, జీఎంఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుర్రపు మచ్చేందర్ ఆధునిక పద్ధతుల్లో కూరగాయల సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన అధునాతన పరికరాలు, పద్ధతులు వినియోగిస్తూ బీర, వంకాయ, బెండ, చిక్కుడు. ఆకుకూరలు. మునగకాయ. పలు రకాల కూరగాయల పంటలను పండిస్తున్నారు. ముఖ్యంగా పేపర్ మల్చింగ్ పద్ధతిని ఉపయోగిస్తూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ఔత్సాహిక రైతులకు సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. యువకులకు ఆదర్శవంతమైన రైతు యొక్క సూచనలను సలహాలను పాటించి పాడిపంటలను పండించి అన్నదాతలుగా దేశానికి మంచి భవిష్యత్తు ద్వారా అభివృద్ధి చేయాలని. వృధా సమయాన్ని చేయకుండా కష్టపడి పని చేసి అభివృద్ధి పథంలో నడవాలని పలువురు వక్తలు యువకులను ఉద్దేశించి తెలిపారు. ఆదర్శ రైతు అయినా గుర్రపు మచ్చేందర్ యొక్క సలహాలు సూచనలు తీసుకుని అభివృద్ధి పథకంలో నడవగలరని తెలిపారు.